**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**

**తేదీ : 08 ఫిబ్రవరి, 2019.**

**శ్రీయుత నారా చంద్రబాబునాయుడు గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
అమరావతి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. – **జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : ఆటో కార్మికులపై పెంచిన పెనాల్టీలను ఉపసంహరించాలని కోరుతూ...**

**ఆర్యా!**

రాష్ట్రంలో సుమారు 12.5 లక్షల మంది ఆటో కార్మికులున్నారు. వీరంతా పేద కుటుంబాలకు చెందిన వారు. పెరిగిన డీజిల్, సిఎన్‌జి గ్యాస్ ధరలు, భారీగా పెరిగిన ఇన్స్యూరెన్సు ఛార్జీలు, పోలీసులు వసూలు చేస్తున్న చలానాలు ఆటో కార్మికులపై తీవ్ర ఆర్థిక భారాన్ని మోపాయి.

కేంద్రం ఇన్స్యూరెన్సును రూ.3,600/-ల నుండి 9,000/-లకు పెంచింది. రోజు పెరుగుతున్న డీజిల్ ధరలు భారంగా వున్నాయి. వాటి తగింపుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తేవాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేసిన భారాలతోపాటు స్పేర్ పార్టుల ధరలు గత నాలుగేళ్ళలో దాదాపు రెంట్టింపు అయ్యాయి. వీటన్నింటి ఫలితంగా ఆటో కార్మికుల కుటుంబ ఆర్థిక పరిస్థితి దిగజారింది. ఈ స్థితిలో ఆటో కార్మికుల నుండి పోలీసులు వసూలు చేసే చలానాలను రాష్ట్ర ప్రభుత్వం భారీగా పెంచడం సరికాదు. యూనిఫామ్ లేకపోతే, సిగ్నల్ జంపింగ్, నోపార్కింగ్‌లకు గతంలో వసూలు చేసే రూ.100/-లు ప్రస్తుతం రూ.350/- నుండి రూ.1500/-ల వరకు పెంచారు. ఇది ఆటో కార్మికులకు పెనుభారంగా మారింది. దానిని వెంటనే ఉపసంహరించాలి.

రాష్ట్ర ప్రభుత్వం గతంలో లేని లైఫ్‌టాక్సు తెచ్చింది. ఇప్పుడు దానిని రద్దు చేయడం వలన ఆటో కార్మికులకు పెద్దగా ప్రయోజనం లేదు. ఇప్పటికే కార్మికులనుండి బలవంతంగా వసూలు చేసిన లైఫ్‌ట్యాక్స్‌ను తిరిగి ఇచ్చివేయాలి. అప్పుడే ప్రభుత్వం ప్రకటించిన రాయితీ అందుతుంది. ఆటో కార్మికులకు నిజంగా ప్రయోజనం చేకూరాలంటే డీజిల్‌పై రాష్ట్ర ప్రభుత్వం వసూలు చేస్తున్న పన్ను వాటాను తగ్గించాలి. పేదలకు ఎస్సీ, ఎస్టీ, బిసి తదితర కార్పొరేషన్ల ద్వారా ఆటోలు ఇప్పించాలి. కేంద్రం పెంచిన ఇన్స్యూరెన్స్‌ను తగించేలా వత్తిడి చేయడం వల్ల కార్మికులకు ప్రయోజనం చేకూరుతుంది. ఈ దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి